

కైపిరాల్క

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 271 గురువారం 5 నవంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లకు ఘోర పరాజయం



అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ఓటర్లు రిపబ్లికన్ పార్టీకి గట్టి గుణపాఠం చెప్పారు. ఎన్నికల ఫలితాలకు ముందు వరకు డెమోక్రాట్లు ప్రవేశపెట్టే ప్రతీ బిల్లును వీటో చేస్తానని గర్జించిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్,ఘోర పరాజయం తర్వాత అనూహ్యం గా స్వరం మార్చారు. దేశ శ్రేయస్సు కోసం డెమోక్రాట్లతో కలిసి పనిచేయడానికి సిద్ధమని ప్రకటించారు. – మిగతా2లో

యూఎస్ మధ్యంతర ఎన్నికల ఫలితాల పై ఎలాన్ మస్క్ వ్యంగ్యాస్త్రాలు

రిపబ్లికన్ల కోసం 250 మిలియన్ డాలర్లు ఖర్చు చేసినా దక్కని విజయం

సెనెట్, ప్రతినిధుల సభ రెండింటినీ కైవసం చేసుకున్న డెమొక్రాట్లు

మస్క్, ట్రంప్ విధానాలపై టెక్సాస్ నూతన సెనెటర్ జేమ్స్ టలారికో విమర్శలు



తెలంగాణ ప్రగతిలో యాదవుల భాగస్వామ్యం అవసరం: సీఎం రేవంత్‌రెడ్డి



యాదవులు కొరగానే తమ ప్రభుత్వం సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇది యాదవులకే కాదని.. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి ఆత్మగౌరవ సమ్మేళనమని పేర్కొన్నారు. యాదవ సోదరులందరికీ సదర్ సమ్మేళన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో బుధవారం హైదరాబాద్ NTR స్టేడియంలో శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం నిర్వహించారు. – మిగతా2లో

తెలంగాణను గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం



తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో డీప్‌టెక్, సాంకేతిక ఆవిష్కరణలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. – మిగతా2లో

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పై విజిలెన్స్ విచారణకు కేరళం అనుమతి



2006 నాటి లంచం ఆరోపణల పై దర్యాప్తు

రూ.2 కోట్లు డిమాండ్ చేశారని కాంట్రాక్టర్ సాజన్ ఫిర్యాదు

సెక్షన్ 17(ఏ) కింద విచారణకు ఆమోదం

ముఖ్యమంత్రి సతీశన్‌తో చర్చించినట్లు హోంమంత్రి వెల్లడి



చంద్రబాబుకు రేవంత్ రెడ్డి గురుదక్షిణ ఇస్తున్నారన్న కవిత

పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నదీ జలాల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన విధానం లేదని, ఈ విషయం ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశాలతో మరోసారి బహిర్గతమైందని ఆమె విమర్శించారు. – మిగతా2లో

ఏపీపీఎస్సీ గ్రూప్-1 స్కామ్.. ఏపీ, తెలంగాణలో ఈడీ మెరుపుదాడులు



మాజీ ఐపీఎస్ పీఎస్ఆర్ ఆంజనేయులు నివాసంలోనూ సోదాలు

మనీ లాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు

కాంగ్రెస్, బీజేపీల పై కేటీఆర్ ఘాటు విమర్శలు

కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ, బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు

తెలంగాణకు కేంద్రం ఏం ఇచ్చిందని అమిత్ షాను ప్రశ్నించిన కేటీఆర్

రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనల పై విమర్శలు



తెలంగాణ ప్రగతిలో యాదవుల భాగస్వామ్యం అవసరం: సీఎం రేవంత్‌రెడ్డి

యాదవులు కారణంగానే తమ ప్రభుత్వం సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇది యాదవులకే కాదని.. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి ఆత్మగౌరవ సమ్మేళనమని పేర్కొన్నారు. యాదవ సోదరులందరికీ సదర్ సమ్మేళన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో బుధవారం హైదరాబాద్ NTR స్టేడియంలో శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. యాదవ సోదరుల ఆత్మగౌరవానికి ఎక్కడా లోటు లేకుండా చూసే బాధ్యత తమదని మాటిచ్చారు.

భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తాం..

దేశంలో తెలంగాణను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టాలనేదే తమ ప్రయత్నమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీ అభివృద్ధి, మెట్రో విస్తరణ, భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని.. ఇందుకు యాదవ సోదరుల సహకారం ఉండాలని కోరారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటి గోల్కొండ కోట ఒకనాటి గొల్లంకొండ అని ప్రస్తావించారు. యాదవ సోదరుల సహకారంతోనే హైదరాబాద్ నగరం ఇంతగా అభివృద్ధి చెందిందని అన్నారు. దేశంలో వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన వారిని యాదవ సోదరులు ఆదరించి అక్కున చేర్చుకున్నారని చెప్పుకొచ్చారు. గతంలో ఏ ముఖ్యమంత్రి సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించాలనే ఆలోచన చేయలేదని పేర్కొన్నారు.

తెలంగాణలో కులగణన చేశాం..

సదర్ సమ్మేళనం నిర్వహణకు తమ ప్రభుత్వంలో రూ.5 కోట్లు మంజూరు చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణలో తాము కులగణన చేసి చూపించామని ఉద్ఘాటించారు. రాష్ట్ర మోడల్‌ను దేశం అనుసరించేలా కులగణన నిర్వహించామని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంలో యాదవులకు సముచిత స్థానం కల్పించామని వెల్లడించారు. అనిల్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభ సభ్యుడిగా, నవీన్ యాదవ్‌కు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించామని తెలిపారు. ఈశ్వరమ్మ యాదవ్‌ను యాదగిరిగుట్ట బోర్డు సభ్యురాలిగా నియమించామని ప్రస్తావించారు. యాదగిరి గుట్ట గోశాలలో గోసంరక్షణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే యాదవులకు దక్కాల్సిన వాటా వారికి దక్కేలా చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ పై విజిలెన్స్ విచారణకు కేరళం అనుమతి

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ పై అవినీతి ఆరోపణల నేపథ్యంలో కేరళం ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు అనుమతించింది. 2006లో కేరళం ప్రజాపనుల శాఖ (పీడబ్ల్యూడీ) కార్యదర్శిగా పనిచేసిన సమయంలో ప్రభుత్వ కాంట్రాక్టు బిల్లులు క్లియర్ చేసేందుకు రూ.2 కోట్లు లంచం డిమాండ్ చేశారన్న ఆరోపణలపై ఈ నిర్ణయం తీసుకుంది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17(ఏ) కింద విచారణకు అనుమతించినట్లు రాష్ట్ర హోంమంత్రి రమేశ్ చెన్నితల బుధవారం వెల్లడించారు. ముఖ్యమంత్రి వీడీ సతీశన్‌తో చర్చించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ బ్యూరో (వీఏసీబీ) చట్ట ప్రకారం తదుపరి చర్యలు చేపడుతుందని చెప్పారు. మలేసియాకు చెందిన ఇంజినీర్ లీ సీ బిన్ నుంచి జ్ఞానేశ్‌కుమార్ రూ.2 కోట్లు డిమాండ్ చేశారంటూ కాంట్రాక్టర్ వీ.ఓ. సాజన్ గతంలో ఆరోపించారు. కేరళ స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ ప్రాజెక్టు (కేఎస్‌టీపీ) పనులు చేపట్టిన పాథిబెల్ సంస్థకు లీ సీ బిన్ అనుబంధంగా పనిచేశారు. ఆ సంస్థకు సాజన్ సబ్ కాంట్రాక్టర్‌గా మెటీరియల్ సరఫరా చేసేవారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను జ్ఞానేశ్‌కుమార్ నిలిపివేసి, వాటిని విడుదల చేయడానికి రూ.2 కోట్లు అడిగారని సాజన్ మీడియాకు వెల్లడించారు. బిల్లులు చెల్లించకపోవడంతో లీ తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని, ఈ విషయాన్ని తనతో చెప్పుకొన్నారని ఆయన పేర్కొన్నారు. అనంతరం లీ ఆత్మహత్య చేసుకుని మరణించారు. జ్ఞానేశ్‌కుమార్ ప్రస్తుతం సీఈసీగా ఉన్నప్పటికీ, గతంలో పీడబ్ల్యూడీ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఘటనపై విచారణకు ఎలాంటి అడ్డంకి లేదని చెన్నితల స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పులు కూడా విచారణకు ఆటంకం లేదని చెబుతున్నాయని అన్నారు. సీఈసీ పదవికి సంబంధించిన రక్షణ, గతంలో నిర్వహించిన ఇతర పదవుల్లో తీసుకున్న చర్యలకు వర్తించదని వివరించారు. గతంలో జరిగిన విజిలెన్స్ విచారణ జ్ఞానేశ్‌కుమార్‌కు క్లీన్‌చిట్ ఇచ్చేందుకే ఉద్దేశించినట్లు సాజన్ ఆరోపించారు. తాజా అనుమతితో ఈ వ్యవహారం పై మరోసారి విచారణకు మార్గం సుగమమైంది.

కాంగ్రెస్, బీజేపీల పై కేటీఆర్ ఘాటు విమర్శలు

కాంగ్రెస్, బీజేపీ రెండూ తెలంగాణకు అన్యాయం చేస్తున్న పార్టీలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ అయితే.. బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అమిత్ షా హైదరాబాద్‌కు వస్తే బండి సంజయ్ బాడీగార్డ్‌లా వ్యవహరించారని కేటీఆర్ విమర్శించారు. ప్రియాంక గాంధీ భద్రతా సిబ్బంది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పక్కకు నెట్టేశారని ఆరోపించారు. కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ కరీంనగర్ ప్రజల గౌరవాన్ని దిగజార్చవద్దని హితవు పలికారు. తనకంటే చిన్నవాడైన అమిత్ షాకు రాంచందర్‌రావు కాళ్లకు నమస్కరించడమేంటని ప్రశ్నించారు. అమిత్ షా తెలంగాణకు వచ్చి చేతులు ఊపుకుంటూ వెళ్లిపోయారని, రాష్ట్రానికి ఏం ఇచ్చారని కేటీఆర్ నిలదీశారు. ఒక్క మెట్రో ప్రాజెక్టు, జాతీయ ప్రాజెక్టు లేదా విద్యాసంస్థనైనా మంజూరు చేశారా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తూ రాజకీయ ప్రయోజనాల కోసమే తాపత్రయపడుతున్నారని విమర్శించారు. వారానికి రెండుసార్లు ఢిల్లీకి వెళుతూ ఆయన 'ఈఎంఐ ముఖ్యమంత్రి'గా మారిపోయారని ఎద్దేవా చేశారు. అడవులు నరికే వీరప్పన్‌ను అటవీశాఖ మంత్రిని చేసినట్లుగా.. భూములు అమ్మే బ్రోకర్‌ను ముఖ్యమంత్రిని చేస్తే ఎలా ఉంటుందో అలా ఉందని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

చంద్రబాబుకు రేవంత్ రెడ్డి గురుదక్షిణ ఇస్తున్నారన్న కవిత

పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నదీ జలాల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన విధానం లేదని, ఈ విషయం ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశాలతో మరోసారి బహిర్గతమైందని ఆమె విమర్శించారు. ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశాల్లో రాష్ట్ర అధికారులు గోదావరి – కావేరి నదుల అనుసంధానాన్ని సమ్మక్క సాగర్ నుంచి చేపట్టాలని కోరుతుంటే... మరోవైపు కేంద్ర హోంమంత్రి అధ్యక్షతన జరిగిన దక్షిణాది రాష్ట్రాల కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సమ్మతి తెలపడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని కవిత ఆరోపించారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ నీటి హక్కులకు తీవ్ర విఘాతం కలుగుతుందని, 2024లోనే తెలంగాణ జాగృతి తరఫున తాము దీనిని వ్యతిరేకించామని గుర్తుచేశారు. "రాష్ట్రానికి హక్కుగా దక్కాల్సిన 250 టీఎంసీల గోదావరి జలాలను సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుకు 'గురుదక్షిణ'గా చెల్లించుకుంటున్నారు" అని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆమోదంతోనే ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయంలో ముందుకెళ్లేందుకు కేంద్రంపై ఒత్తిడి తెస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పోలవరం–బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు జరిగే నష్టాన్ని గుర్తించాలని కవిత హెచ్చరించారు. ఈ ప్రాజెక్టుపై కేంద్రం జరిపే అన్ని సంప్రదింపుల నుంచి తెలంగాణ తక్షణమే వైదొలగాలని, ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం వెంటనే లేఖ రాయాలని ఆమె డిమాండ్ చేశారు.

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లకు ఘోర పరాజయం

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ఓటర్లు రిపబ్లికన్ పార్టీకి గట్టి గుణపాఠం చెప్పారు. ఎన్నికల ఫలితాలకు ముందు వరకు డెమోక్రాట్లు ప్రవేశపెట్టే ప్రతీ బిల్లును వీటో చేస్తానని గర్జించిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఘోర పరాజయం తర్వాత అనూహ్యంగా స్వరం మార్చారు. దేశ శ్రేయస్సు కోసం డెమోక్రాట్లతో కలిసి పనిచేయడానికి సిద్ధమని ప్రకటించారు. "ఈ ఎన్నికల్లో నేను బ్యాలెట్‌పై లేను, ఒకవేళ ఉండుంటే మేము భారీ మెజారిటీతో గెలిచేవాళ్లం" అని వ్యాఖ్యానించారు ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లు అంచనాలకు మించి ప్రతినిధుల సభ (హౌస్), సెనెట్ రెండింటినీ కైవసం చేసుకోవడంతో ట్రంప్ ఈ మేరకు దిగిరాక తప్పలేదు. ఎన్బీసీ న్యూస్ అంచనాల ప్రకారం, 435 స్థానాలున్న ప్రతినిధుల సభలో డెమోక్రాట్లు 256 సీట్లు గెలుచుకునే అవకాశం ఉంది. అదేవిధంగా, 100 మంది సభ్యులున్న సెనెట్‌లో కనీసం 54 స్థానాలు దక్కించుకుని స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శించారు. ధరలు తగ్గిస్తానని, ప్రజల జీవితాలను సులభతరం చేస్తానని 2024 ఎన్నికల్లో ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన ట్రంప్, ఆ తర్వాత ఆ హామీలను పక్కనపెట్టారు. అమెరికాను గొప్పగా మార్చేందుకు టారిఫ్‌లు విధించడం, ఇరాన్‌లో ప్రభుత్వ మార్పు కోసం యుద్ధానికి దిగడం, వైట్‌హౌస్ సుందరీకరణ వంటి భారీ ప్రాజెక్టులపై దృష్టి సారించారు. ఇవే ఆయన పట్ల ప్రజాగ్రహానికి కారణమయ్యాయి. రిపబ్లికన్లకు కంచుకోటలైన టెక్సాస్, కాన్సాస్, దక్షిణ కరోలినా వంటి రాష్ట్రాల్లో పార్టీ ఓటమి పాలుకావడం ఆయన అంచనాలను తీవ్రంగా దెబ్బతీసింది. కాన్సాస్‌లో 95 ఏళ్ల రిపబ్లికన్ల గుత్తాధిపత్యానికి తెరదించుతూ డెమోక్రాట్ అభ్యర్థి ఆడమ్ హామిల్టన్ సెనెటర్‌గా గెలిచారు. టెక్సాస్ గవర్నర్‌గా హినా హినోజోసా ఎన్నికవడంతో 36 ఏళ్ల రిపబ్లికన్ పాలనకు ముగింపు పడింది. ట్రంప్ స్వయంగా ఎంపిక చేసిన అభ్యర్థులు సైతం ఓడిపోవడం ఆయనకు వ్యక్తిగతంగా పెద్ద ఎదురుదెబ్బ. ఈ ఓటమితో పార్టీపై ట్రంప్ పట్టు సడలుతుందని, ఆయనను వ్యతిరేకించే వారి సంఖ్య పెరుగుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అధ్యక్షుడిగా మిగిలిన రెండేళ్లలో ఆయన దూకుడుకు కళ్లెం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఫలితాల తర్వాత 'పొలిటికో'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, "రెండేళ్ల పాటు ప్రతీదాన్నీ వీటో చేస్తూ కూర్చోవాలని నేను అనుకోవడం లేదు. దేశానికి మంచి జరిగేలా చూసేందుకు డెమోక్రాట్లతో కలిసి పనిచేస్తాం" అని తెలిపారు. అయితే, డెమోక్రాట్లు మాత్రం ఏమాత్రం తగ్గడం లేదు. ప్రతినిధుల సభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టనున్న హకీమ్ జెఫ్రీస్ మాట్లాడుతూ, "మేము కీలకమైన మార్పులు తీసుకురావాల్సి ఉంది. ఇప్పుడున్న వ్యవస్థలు సరిగా లేవు. అమెరికా ప్రజలకే ప్రాధాన్యత ఇచ్చే కాంగ్రెస్ కావాలి" అని స్పష్టం చేశారు. దీంతో రాబోయే రెండేళ్లలో ట్రంప్ పాలన ఎలా సాగుతుందనేది ఆసక్తికరంగా మారింది.

తెలంగాణను గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో డీప్‌టెక్, సాంకేతిక ఆవిష్కరణలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. బుధవారం బేగంపేట ఐటీసీ కాకతీయ హోటల్లో FICCI @100 వేడుకలు, తెలంగాణ డీప్‌టెక్ లీడర్‌షిప్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భట్టి విక్రమార్క హాజరై, మాట్లాడారు. పరిశోధనలు ప్రయోగశాలలకే పరిమితం కాకుండా ప్రజలకు ఉపయోగపడే ఉత్పత్తులుగా మారాలని మార్గనిర్దేశం చేశారు.

డీప్‌టెక్ అభివృద్ధికి హైదరాబాద్‌లో అపారమైన అవకాశాలు..

డీప్‌టెక్ అభివృద్ధికి హైదరాబాద్‌లో అపారమైన అవకాశాలు ఉన్నాయని భట్టి విక్రమార్క వెల్లడించారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, బయోటెక్, ఏరోస్పేస్ రంగాల సమన్వయంతో ముందడుగు వేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలు, పరిశోధకులు, ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. యువ స్టార్టప్‌లకు ఉమ్మడి పరీక్షా కేంద్రాలు, సులభతర ధ్రువీకరణ విధానాలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. కొత్త ఆవిష్కరణలకు ప్రభుత్వం, పరిశ్రమలు అండగా నిలవాలని అన్నారు. విజయవంతమైన ప్రయోగాలను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. పునరుత్పాదక విద్యుత్ వినియోగం, విద్యుత్ నిల్వ, స్మార్ట్ గ్రిడ్ వ్యవస్థల్లో సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించాలని చెప్పుకొచ్చారు.

డీప్‌టెక్ రంగం ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు..

వైద్య రంగంలో వ్యాధులను ముందుగానే గుర్తించే ఆధునిక సాంకేతిక పరికరాలు అందుబాటులోకి రావాలని భట్టి విక్రమార్క అభిలాషించారు. రైతులకు తక్కువ ఖర్చుతో ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. సాంకేతిక ఉత్పత్తుల రూపకల్పన దశ నుంచే సామాన్యులకు అందుబాటులోని ధరలను దృష్టిలో పెట్టుకోవాలని పేర్కొన్నారు. డీప్‌టెక్ రంగం ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలని చెప్పారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఉత్పాదకత పెంపునకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడాలని సూచించారు. ఆవిష్కరణల ఫలితాలు ప్రజల ఆదాయాల పెరుగుదల, మెరుగైన ప్రభుత్వ సేవలు, ఉపాధి అవకాశాల రూపంలో కనిపించాలని పేర్కొన్నారు. భారతీయ ఆలోచనలు, ఆవిష్కరణలు ప్రపంచస్థాయి పారిశ్రామిక సంస్థలుగా ఎదగాలని భట్టి విక్రమార్క ఆకాంక్షించారు.

ఏపీపీఎస్సీ గ్రూప్-1 స్కామ్.. ఏపీ, తెలంగాణలో ఈడీ మెరుపుదాడులు

ఏపీపీఎస్సీ గ్రూప్-1 కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణల పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఈ ఉదయం నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఏపీపీఎస్సీ మాజీ కార్యదర్శి, మాజీ ఐపీఎస్ పీఎస్ఆర్ ఆంజనేయులు నివాసంతో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని పలు ప్రాంతాలు, మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్ రిసార్ట్ సహా మొత్తం ఏడు చోట్ల ఈ తనిఖీలు జరుగుతున్నాయి. ఆంజనేయులు, క్యామ్‌సైన్ మీడియా, ఇతర ప్రైవేట్ సంస్థల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలపై ఈడీ అధికారులు దృష్టి సారించారు. గత ప్రభుత్వ హయాంలో 2018లో 169 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. 2020లో మెయిన్స్ పరీక్ష నిర్వహించారు. అయితే, జవాబు పత్రాల మూల్యాంకనంలో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై విచారణ జరిపిన సిట్... మంగళగిరి వద్ద హాయ్‌ల్యాండ్ రిసార్ట్‌లో 84 రోజుల పాటు మూల్యాంకనం చేశారని, అర్హత లేని 66 మందితో జవాబు పత్రాలను దిద్దించారని తన నివేదికలో తేల్చింది. ఈ మూల్యాంకనం కోసం క్యామ్‌సైన్ మీడియాకు రూ.1.14 కోట్లు, ఇతర సంస్థలకు రూ.1.38 కోట్లు చెల్లించినట్టు సిట్ గుర్తించింది. ఈ నివేదిక ఆధారంగా 2025 ఏప్రిల్‌లో పోలీసులు కేసు నమోదు చేయగా, గతంలో పీఎస్ఆర్ ఆంజనేయులు, క్యామ్‌సైన్ మీడియా డైరెక్టర్‌ను అరెస్ట్ చేశారు. సిట్ దర్యాప్తు నివేదిక ఆధారంగానే, ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేసి, తాజాగా సోదాలు చేపట్టింది.

యూఎస్ మధ్యంతర ఎన్నికల ఫలితాల పై ఎలాన్ మస్క్ వ్యంగ్యాస్త్రాలు

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్లు ఘనవిజయం సాధించడంపై టెస్లా అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ వ్యంగ్యంగా స్పందించారు. రిపబ్లికన్ పార్టీకి వందల మిలియన్ డాలర్లు మద్దతుగా అందించినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో తన "ఎన్నికల్లో జోక్యం చేసుకునే స్పేస్ లేజర్లు" విఫలమయ్యాయంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో చురకలు అంటించారు. "ప్రస్తుతం స్పేస్‌లో డేటా సెంటర్లు చాలా ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి" అని ఆయన మరో పోస్ట్ చేయడం గమనార్హం. యూఎస్ మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్లు అద్భుతమైన పనితీరు కనబరిచారు. యూఎస్ నెట్‌వర్క్‌ల అంచనాల ప్రకారం, సెనెట్‌తో పాటు ప్రతినిధుల సభలోనూ డెమొక్రాట్లు తిరిగి పట్టు సాధించారు. ఇది వాషింగ్టన్‌లో అధికార సమతుల్యతలో పెద్ద మార్పుకు సంకేతం. ముఖ్యంగా సాంప్రదాయకంగా రిపబ్లికన్ల కంచుకోటగా ఉన్న టెక్సాస్‌లోనూ డెమొక్రాట్లు గెలుపొందడం ఈ ఎన్నికల్లో కీలక పరిణామం. ఈ నేపథ్యంలోనే టెక్సాస్ నుంచి సెనెటర్‌గా ఎన్నికైన జేమ్స్ టలారికో.. మస్క్, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. "మేం 300 మిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేసిన ప్రచారాన్ని ఎదుర్కొన్నాం. సోషల్ మీడియా అల్గారిథమ్‌లను శాసించే బిలియనీర్లకు వ్యతిరేకంగా పోరాడాం" అని మస్క్‌ను ఉద్దేశించి విమర్శించారు. ట్రంప్ హయాంలో రాజకీయాలు ఒక క్రీడగా, ట్రోలింగ్‌గా మారాయని ఆయన ఆరోపించారు. ఎన్బీసీ న్యూస్ ప్రకారం.. రిపబ్లికన్ పార్టీ కాంగ్రెస్ ప్రచారాల కోసం ఆయన సుమారు 250 మిలియన్ డాలర్లు ఖర్చు చేశారు.

సంపాదకీయం

టాటా గ్రూప్ భవిష్యత్తు ఏమిటి?



దిగ్గజ వ్యాపార సంస్థల అంతర్గత వ్యవహారాలు కేవలం వాటికే పరిమితం కాకుండా సామాన్యుడి ఆశయాలు, ముఖ్యంగా యువ విద్యావంతుల భవిష్యత్తుపై కూడా ప్రభావం చూపుతాయి. టాటా గ్రూప్‌లో యాజమాన్య ఆధిపత్య పోరు ముమ్మందు-- తెలుగునాట ఒక మారుమూల గ్రామానికి చెందిన ఒక యువ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆశయ స్వప్నమైన ఉద్యోగం మొదలు, భోగాపురం నుంచి అంతర్జాతీయ విమాన సర్వీసుల వరకూ ప్రభావితం చేయగలిగే వ్యవహారం.అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠను ఇనుమడింపజేసిన కార్పొరేట్ సంస్థలలో టాటా గ్రూప్ ప్రథమ గణ్యమైనది. 100కు పైగా దేశాలలో వివిధ వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తున్న ఈ సంస్థ సర్వత్రా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును దక్కించుకున్నది. టాటాలో పనిచేసిన అనుభవంతో అంతర్జాతీయ దిగ్గజ సంస్థల్లో కొలువులు పొంది రాణిస్తున్న భారతీయులు పలువురు ఉన్నారు. కర్నూలు జిల్లాకు చెందిన వి.బి.కె మూర్తి అనే ఇంజినీర్ అటువం టివారిలో ఒకరు. జంషెడ్‌పూర్‌లోని టాటా ఉక్కు కర్మాగారంలో నాలుగు దశాబ్దాల క్రితం పనిచేసిన అనుభవంతో నేడు ఆయన ఖతర్‌లోని ఒక అగ్రశ్రేణి అమెరికన్ ఇంజినీరింగ్ సంస్థలో ఉన్నత స్థానంలో ఉన్నారు. మధ్యప్రాచ్య దేశాలలో ఆ సంస్థకు సంబంధించిన కార్యకలాపాలను ఆయన పర్యవేక్షిస్తున్నారు. టాటా గ్రూప్‌లో భాగమైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ప్రతిభావ ంతులైన వేలాది తెలుగు యువతీయువకులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది. క్యాంపస్ ఇంటర్వ్యూలలో టీసీఎస్ పిలుపు కొరకు ఎదురుచూసే యువతకు తెలుగునాట కొదవలేదు. అమెరికా, అరబ్, ఐరోపా దేశాలలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు పెద్ద సంఖ్యలో రాణిస్తున్నారంటే అందుకు టీసీఎస్ చేస్తున్న దోహదం విస్మరించలేనిది. గత ఆర్థిక సంవత్స రంలో టాటా గ్రూప్ ఆర్జించిన 1 లక్షా 70 వేల కోట్ల రూపాయల నికరలాభంలో సింహభాగం టీసీఎస్ ద్వారా సమకూరింది. టీసీఎస్ విజయాలకు తెలుగు యువ ఇంజినీర్లు కూడా ప్రధాన కారకులు అనేది ఒక వాస్తవం.అవిభక్త భారతదేశంలో టాటా గ్రూప్ నెలకొల్పిన ఎయిర్ ఇండియానే ఇప్పటికీ భారత్‌లో సగటు భారతీయుడి విమానయాన సంస్థ. స్వాతంత్ర్యానంతరం జాతీయీకరణ అయిన ఈ సంస్థ నిరంతరం నష్టాలతో నడుస్తుండేది. ప్రైవేటీకరణ అనంతరం 2022లో టాటా గ్రూపే మళ్లీ దీన్ని స్వాధీనం చేసుకున్నది. కారణమేమైనప్పటికీ విదేశీ విమానయాన సంస్థలు, ముఖ్యంగా గల్ఫ్ దేశాల సంస్థలతో పోటీపడలేక ఎయిర్ ఇండియా నష్టాలను చవిచూస్తోంది! భారత పౌరవిమానయాన విపణిలో ఎమిరేట్స్, ఖతర్ ఎయిర్‌వేస్ లాభాలను ఆర్జిస్తుండగా ఎయిర్ ఇండియాకు మాత్రం నష్టాలు వస్తున్నాయి. టాటా గ్రూప్ స్వాధీనం చేసుకున్న అనంతరం కూడా ఎయిర్ ఇండియా గత ఆర్థిక సంవత్సరంలో రూ.22,238 కోట్ల నష్టాన్ని చవిచూసింది. ఫలితంగా ఎయిర్ ఇండియా తన మనుగడను నిలబెట్టుకునేందుకు ఏటా తన మాతృసంస్థ టాటా గ్రూప్ నుంచి నిధులు కోరడం పరిపాటి. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఎయిర్ ఇండియా వద్ద విమానాలు లేకపోవడమే అది చవిచూస్తున్న నష్టాలకు ఒక ప్రధాన కారణం. కనుకనే విజయవాడ, విశాఖపట్టణం ఇత్యాది నగరాల నుంచి మరిన్ని అంతర్జాతీయ, జాతీయ విమాన సర్వీసులను నడపాలనే ప్రజల ఆకాంక్షను ఎయిర్ ఇండియా నెరవేర్చలేకపోతున్నది. విమానాల కొరతను అధిగమిం చేందుకై భారీగా 470 విమానాలను కొనుగోలు చేసేందుకు ఎయిర్ ఇండియా పూనుకున్నది. ఈ కొనుగోళ్లకు టాటా గ్రూప్ నిధులు సమకూర్చవల్సి ఉంది. ఈ నేపథ్యంలో టాటా గ్రూప్‌లో 66 శాతం వాటా ఉన్న అసలు యజమానులైన టాటా ట్రస్టుల అభీష్టానికి విరుద్ధంగా యాజమాన్య మార్పిడి దిశగా జరుగుతున్న ప్రయత్నాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వ్యాపార సంస్థే అయినప్పటికీ మేరా భారత్ మహాన్‌లో టాటా గ్రూప్ తన వంతు పాత్రను ప్రశస్తంగా పోషించిందన్న వాస్తవాన్ని విస్మరించకూడదు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోసాధా రణ ప్రసవాల సంఖ్య పెంచాలని, గర్భిణులకు మెరుగైన వైద్య సేవ లు అందించాలి

-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.

తెహెల్కా న్యూస్ భువనగిరి 4-11-2026



భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించి,ఆసుపత్రి లో అందుతున్న వైద్య సేవలను, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాల ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రతిరోజూ ఆసు పత్రికి ఎంతమంది రోగులు ఓపీ సేవల కోసం వస్తున్నారని ఆరా తీశారు,ఓపీకి వచ్చిన రోగుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా, వారంద రికీ అభా ఆదీనూ రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తు న్నారా అనే విషయాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసు కున్నా రు.రోగుల వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.ఆరోగ్య కేంద్ర పరిధిలో గత నెలలో ఎంత మంది గర్భిణులకు ప్రసవ తేదీ లు జుణణ ఉన్నాయని,వారిలో ఎంత మందికి ఆసుపత్రిలో సాధా రణ ప్రసవాలు నిర్వహి ంచారని కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల కు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉన్నప్పటికీ,సాధారణ ప్రసవాలు నిర్వహించకపోవడంపై అసంతృ ప్తి వ్యక్తం చేశారు .గర్భిణులకు అవసరమైన వైద్య పరీక్షలు, నిరంతర పర్యవేక్షణ అందిస్తూ, సాధ్యమైనంత వరకు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లోనే సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రికివచ్చిన గర్భిణీ స్త్రీలు, బాలింతలతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందు తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసు కున్నారు. క్రమంతప్పకుం డా వైద్య పరీక్షల కోసం ఆసుపత్రి కి వస్తున్నారా, రక్తంలోహిమోగ్లోబి న్ శాతం ఎంత ఉందని,వైద్యు లు సూచించిన మందులు తీసు కుంటున్నారా అనే వివరాలను తెలుసుకున్నారు .గర్భి ణులు, బాలిం తలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధవహి ంచాలని, ఐరన్‌తో పాటు అవసరమైన పోషకాలు సమృద్ధి గా ఉండే ఆహా రాన్ని తీసుకోవా లని సూచిం చారు. అదేవిధంగా చిన్నపిల్లలకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం అన్ని రకాల టీకాలువేయిస్తున్నారా అనితల్లు లను అడిగి తెలుసు కున్నారు. పిల్లలకు సకాలంలో టీకాలు వేయించి వారి ఆరోగ్య పరిరక్ష ణకు తల్లిదం డ్రులు బాధ్యత తీసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధి కారి మనోహర్, సంబంధిత అధి కారులు పాల్గొన్నారు.

భూ వినియోగ మార్పులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలి

- హెచ్ఎండిఏ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ కి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి వినతి.

ఎల్బీనగర్,నవంబర్ 04,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లో భూ వినియోగ మార్పులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈరోజు హెచ్ఎండిఏ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ ని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో గతంలో ఓపెన్ స్పేస్, కన్జర్వేషన్, ఇండస్ట్రియల్, మాన్యుఫ్యాక్చరింగ్ జోన్లుగా కేటాయించిన భూము లను నివాస ప్రాంతాలుగా మార్చాలని ప్రతిపాదనలు సమర్పించారు.ఇందుకు సంబంధించిన అన్ని అవస రమైన పత్రాలను గతంలోనే ప్రభుత్వానికి అంద జేసినట్లు తెలిపారు. గతంలో ఇండస్ట్రియల్ జోన్ నుంచి రెసిడెన్షియల్ జోన్‌గా మార్చేందుకు జీవో జారీ చేసే ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ, 3 సంవత్సరాలు గడుస్తున్నా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు ధోరణితో ఆ ప్రక్రియను నిలిపివేసిందని విమర్శించారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచు కొని పెండింగ్‌లో ఉన్న భూ వినియోగ మార్పులకు త్వరగా ఆమోదం తెలిపి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.దానిలో భాగంగా ముసాయిదా భూ వినియోగ మార్పు -- 1

బండ్లగూడ గ్రామం.

ఆనంద్ నగర్ మరియు గోపాలకృష్ణపురంలో సర్వే నం.40/ పి, 41 మరియు 37లోని కొంత భాగం ప్రస్తుతం ఓపెన్ స్పేస్ వినియోగంగా కేటాయించబ డింది. ముసాయిదా భూ వినియోగ మార్పు -- 2

ఫతుల్లాగూడ గ్రామం.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని ఇంద్రప్రస్థ కాలనీ మరియు ధనలక్ష్మి నగర్లో సర్వే నం. 51/ పి మరియు 52/ పి లోని స్థలం ప్రస్తుతం ఓపెన్ స్పేస్ వినియోగంగా కేటాయించబడింది.

ముసాయిదా భూ వినియోగ మార్పు -- 3

కర్మన్ఘాట్ గ్రామం.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ, తపోవన్ కాలనీ లలో సర్వే నంబర్లు 305,306,307,308, 309, 310లోని స్థలం ప్రస్తుతం తయారీ వినియోగంగా కేటాయించబడింది. ముసాయిదా భూ వినియోగ మార్పు -- 4

కోత్తపేట గ్రామం.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని రామలిం గేశ్వర కాలనీలో సర్వే నంబర్లు 102,06, 107,108, 109,115,116,118,119,120,121, 122లోని స్థలం ప్రస్తుతం ఓపెన్ స్పేస్ వినియోగంగా కేటాయి ంచబడింది. ముసాయిదా భూ వినియోగ మార్పు -- 5

లింగోజిగూడ గ్రామం.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ, తపోవన్ కాలనీల లో సర్వే నంబర్లు 25, 26,27,28, 29,30,64, 65,66 మరియు 71 నుండి 79 వరకు గల స్థలం ప్రస్తుతం తయారీ వినియోగంగా కేటాయించబడింది. ముసాయిదా భూ వినియోగ మార్పు -- 6

నాగోల్ గ్రామం.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని సాయినగర్ కాలనీ, అరుణోదయ కాలనీ, కో-ఆపరేటివ్ సొసైటీ కాలనీలలో సర్వే నంబర్లు 96 మరియు 98లోని స్థలం ప్రస్తుతం కన్జర్వేషన్ వినియోగంగా కేటాయిం చబడింది. ముసాయిదా భూ వినియోగ మార్పు -- 7 బండ్లగూడ (గ్రామం), మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని

ఆనంద్ నగర్,గోపాలకృష్ణపురం.

లో సర్వే నంబర్లు 6, 7, 8,9,క్యూ 11,15,1 6,17,46,47, 57, 58, 61, 62 మరియు 63లోని స్థలం ప్రస్తుతం కన్జర్వేషన్ వినియోగంగా కేటాయించ బడింది.ముసాయిదా భూ వినియోగ మార్పు -- 8

హయత్నగర్ గ్రామం.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని వినాయక్ నగర్ కాలనీ, కొలన్ శివారెడ్డి నగర్లో సర్వే నంబర్లు 210 మరియు 215లోని స్థలం ప్రస్తుతం కన్జర్వేషన్ వినియోగంగా కేటాయించబడింది.



ముసాయిదా భూ వినియోగ మార్పు -- 9

బాగ్ హయత్నగర్ గ్రామం.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో సర్వే నం. 97లోని స్థలం ప్రస్తుతం కన్జర్వేషన్ వినియోగంగా కేటాయించబడింది. ముసాయిదా భూ వినియోగ మార్పు -- 10

హయత్నగర్ (గ్రామం) మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని బి.సి.కాలనీలో సర్వే నం. 195/2లోని స్థలం ప్రస్తుతం కన్జర్వేషన్ వినియోగంగా కేటాయి ంచబడింది. దీనిని నివాస వినియోగంగా మార్చాలని ప్రతిపాదించడమైనది.అదేవిధంగా

బి.ఎన్.రెడ్డి నగర్.

డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ప్రజలకు అవస రమైన పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు, పిల్లల ఆటస్థలాలు, కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధికి వెం టనే పరిపాలనాపరమైన, ఆర్థిక అనుమతులు మం జూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారంలో మరింత జాప్యం జరిగితే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. దీనిపై హెచ్ఎండిఏ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అంశాలను పరిశీలించి వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు, కొత్త భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 4ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం, మహేశ్వరం మండలం ఆకన్‌పల్లి గ్రామానికి చెందిన బొలెపాక సంధ్య -- రాజు మాదిగల వివాహ శు భకార్యానికి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు, వ్యవస్థా పకులు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా నూతన వధూవ రులను ఆశీర్వదించి,వారు నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో,సుఖసంతోషాలతో పిల్లాపా పలతో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ,రాష్ట్ర కార్యదర్శి,రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి గట్టగళ్ల ప్రశాంత్ మాదిగ,రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి రాగల ఉపేందర్ మాదిగ,రాష్ట్ర సీనియర్ నాయకులు ఏకు శంకర్ మాదిగ,ఎంఎస్పీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు రావుగల బాబు మాదిగ,రంగారెడ్డి జిల్లా ఎమ్మెస్ఎఫ్ కో-ఇన్‌చార్జి ఆదిరాల భరత్ కుమార్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రంగా రెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ,మహేశ్వరం మండల అధ్యక్షులు బొల్లపాక ప్రభాకర్ మాదిగ,అధికార ప్రతినిధి కొండని కుమార్ మాదిగ,ఉపాధ్యక్షులు బుసన్నగారి శేఖర్ మాదిగ, వంశీ మాదిగ,కోశాధికారి పింజర్ల భాస్కర్ మాదిగ, ఎమ్మెస్ఎఫ్ మాజీ మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ,ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు గణేష్ మాదిగ,డాక్టర్ తంట జంగన్న మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు ఆదిరాల స్వామి మాదిగ, ఎమ్మా ర్పీఎస్ సీనియర్ నాయకులు నడికుడ అర్జున్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నూతన వాహనాన్ని ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ
నవంబర్ 4



వివేకానంద నగర్ కాలనీకి చెందిన వేగి వరప్రసాద్ సోదరి యాదంరెడ్డి దుర్గా భవాని నూతనంగా కారు కొనుగోలు చేసిన శుభసందర్భంగా, తమ అభిమాన నాయకులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, నూతన వాహనాన్ని తమ చేతుల మీదుగా ప్రారంభించాలని కోరారు. దుర్గా భవాని కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు వడ్డేపల్లి రాజేశ్వరరావు, వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వాహనానికి ప్రారంభోత్సవం నిర్వహించి, వాహనంలో తొలి ప్రయాణం చేశారు. అనంతరం భవాని కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. తమ ఆహ్వానాన్ని మన్నించి, వారి విలువైన సమయాన్ని కేటాయించి, మా కుటుంబంలోని సంతోషకరమైన సందర్భంలో భాగస్వాములై నూతన వాహనాన్ని ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు కి ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాజేశ్వరరావు వ్యక్తిత్వం, నాయకత్వ లక్షణాలు, ప్రజల పట్ల చూపించే ఆప్యాయత, సమాజ సేవ పట్ల వారి అంకితభావం తమకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని, తాము ఎంతో అభిమానించే నాయకులు మా కుటుంబంలోని ప్రత్యేక వేడుకలో పాల్గొనడం జీవితాంతం గుర్తుం డిపోయే మధుర జ్ఞాపకమని దుర్గ భవాని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో వడ్డేపల్లి రాజేశ్వరరావు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఉన్నత పదవులు అలంకరించి, మరింత గొప్ప బాధ్యతలు చేపట్టి సమాజానికి విస్తృ తంగా సేవ చేసే అవకాశాలు పొందాలని ఆకాంక్షిస్తూ వారి నాయకత్వం మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, కీర్తిప్రతిష్ఠలు, విజయాలు ఎల్లప్పుడూ వారికి తోడుగా ఉండాలని దుర్గా భవాని తెలియజేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత మంత్రులు శాసన సభ్యుల చిత్రపటానికి పలాభిషేకం

తెహెల్కా న్యూస్ భువనగిరి 4-11-2026



ఉద్యోగులకు ప్రమోషన్లలో ఎస్సీ వర్గీకరణ అమలు చారిత్రాత్మక నిర్ణయం 32 ఏళ్ల సామాజిక న్యా య పోరాటానికి మరోముందడు గు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వా నికి బర్రె జహంగీర్ కృతజ్ఞతలు.ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతు ల్లో ఎస్సీ వర్గీకరణ అమలుకు జీవో జారీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, ఆధ్వ ర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి దళిత మంత్రులు శాసన సభ్యుల చిత్రపటానికి పలాభి షేకం చేశారు. అదనానంతరం బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ 32 ఏళ్ల సామాజిక న్యాయ పోరాటానికి ఈ నిర్ణయం మరో ముందడుగు గా నిలుస్తుందని హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి, మంత్రులుదామో దర రాజనర్సింహ,అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌లకు రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు, శాసనస భ్యులకు,శా సనమండలి సభ్యులకు హృద యపూర్వక కృతజ్ఞతలు తెలిపా రు. ఎస్సీ వర్గీకరణ కేవలం రిజ ర్వేషన్ల అంశం మాత్రమే కాదని, సామాజికంగా, ఆర్థికంగా, విద్యా, ఉద్యోగ రంగాల్లో వెనుకబడిన ఉపకులాలకు సమాన అవకా శాలు కల్పించేసా మాజిక న్యాయ ఉద్యమమని పేర్కొన్నారు. మాదిగ, ఉపకులాల ఉద్యోగుల ఆకాంక్షలను గుర్తించి ప్రమోషన్ల లో వర్గీకరణ అమలుకు ప్రభు త్వం జీవో జారీ చేయడం అభి నందనీయమన్నారు.ఈవిజయం వెనుక మందకృష్ణ మాదిగ నా యకత్వంలో సాగిన అలుపెరు గని ఉద్యమ పోరాటం ఉందని కొనియా డారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోను అన్ని శాఖల ప్రభుత్వ అధికారు లు మరియు విద్య సంక్షేమ శాఖ లలో ఎలాంటి జాప్యం లేకుండా అమలు చేయా లని, అర్హులైన మాదిగ,ఉపకులాల ఉద్యోగుల కుప దోన్నతుల్లో న్యాయమైన వా టా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వర్గీకరణ సాధన తమ లక్ష్యమ ని,సామాజిక న్యాయం తమ సి ద్ధాంతమని,సమాన అవకాశాల కల్పనే ఉద్యమ ఆశయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత కౌన్సి లర్లు జాలిగం విష్ణేష్,బొంతల నర్సింగరావు,బర్రె సంఘవి కరు ణాకర్,దళిత కాంగ్రెస్ జిల్లా చైర్మ న్ కాకునూరి మహేందర్,చుక్క స్వామి,ఎండీ మజర్,నాగారం శంకర్,బొల్లపెల్లి అశోక్,కోట మ హేందర్,పోకల యాదగిరి,మంద శివ,దేవరకొండ మహేష్,సాయి కిరణ్ బబ్లు,డాకూరి ప్రకాష్,నో ముల తరుణ్,బట్టు సందీప్, ఎడ్ల శ్రీనివాస్,గుండె భాస్కర్, ఏడవల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో 146 వ ఉచిత మెగా వైద్య శిబిరం

తెహెల్కా న్యూస్ భువనగిరి 4-11-2026



పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబి రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి మున్సి పల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీ వాణి రవికు మార్ సూచించారు. భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్‌లో శ్రీ ఆర్కే హాస్పిటల్, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో, గచ్చిబౌలి స్టార్ హాస్పిటల్ సహ కారంతో 146వ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వపి ంచారు. ఈ శిబిరానికి సుమారు 200 మంది హాజం య్యారు. ఈ సందర్భంగా పల్మనాలజిస్ట్ డాక్టర్ పెద్ది శ్రీకాంత్,కార్డియాల జిస్ట్ డాక్టర్ చక్రధర్,ఎముకలు, కీళ్ల వైద్యనిపుణులు డాక్టర్ వేణు గోపాల్ రెడ్డి,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ చావా రాజ్ కుమార్,డెం టల్ సర్జన్ డాక్టర్ చావా అశ్లేష ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వ హించారు.బీపీ,షుగర్,ఈసీజీ, 2డీ ఎకో,పీఎఫ్‌టీ పరీక్షలనుఉచి తంగా చేసి,వైద్యుల సూచన మేరకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మ న్ మాట్లాడుతూ గత 12 సంవ త్సరాలుగా డాక్టర్ చావా రాజ్ కుమార్ పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభి నందనీ యమని కొనియాడారు. ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిం చాలని సూచించారు. డాక్టర్ చావా రాజ్ కుమార్ మా ట్లాడుతూ.. వైద్య శిబిరాల నిర్వ హణకు సహకరిస్తున్న ప్రజలకు, సిబ్బందికి,స్టార్ హాస్పిటల్ వైద్యు లు,యాజమాన్యానికి కృతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మ న్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వ ర్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం డీ ఆవేస్ చిస్తే,డీఎస్పీ రవీందర్, 30వ వార్డు కౌన్సిలర్ లయాక్ అహ్మద్, టౌన్ సీఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. స్టార్ హాస్పిటల్ సీబీఓ అయూబ్ పీఆర్వో ఖాజారావు,శ్రీ ఆర్కే హా స్పిటల్ ఇన్‌చార్జి కొండల్ రెడ్డి, పడిగేం శంకర్ తదితరులు శిబి రం నిర్వహణకు సహకరించారు.

ఉద్యమ నాయకుడి కుటుంబానికి అండగా నిలిచిన

-జనగామ మున్సిపల్ చైర్పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్

(జనగామ నవంబర్ 4 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు వేముల లక్ష్మణ్ గౌడ్ అప్పుల భారంతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న జనగామ మున్సి పల్ చైర్పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుం బానికి అండగా నిలుస్తూ లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతేకాకుండా, ఆయన భార్యకి పార్టీ అధిష్టానంతో మాట్లాడి ఉద్యోగం ఇప్పిస్తామని మరియు పిల్లల భవిష్యత్తు తమ బాధ్య తగా భావిస్తూ వారి ఉన్నత చదువులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన నా యకుడి కుటుంబం కష్టకాలంలో ఒంటరిగా లేదని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటా మని చైర్ప ర్సన్ తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడంతో పాటు పిల్లల విద్యకు భరోసా కల్పించడం పట్ల గ్రామస్థులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అఖిలభారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభల సందర్భం గా అన్ని మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీ జయప్రదం చేయండి

-రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు.



తెహెల్కా న్యూస్ భువనగిరి 4-11-2026

నవంబర్15న నల్లగొండలో నిర్వ హించనున్న అఖిల భారత కిసా న్ సభ 36వరైతు బహిరంగ సభ కు గ్రామీణ ప్రాంతాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, రేపు జిల్లా వ్యాప్తంగా జరిగే బైక్ ర్యాలీ జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు పిలుపుని చ్చారు.నవంబర్ 15 నుంచి 18వ తేదీ వరకు నల్లగొండలో నిర్వహించ నున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభల సం దర్భంగా బుధవారం భువనగిరి వ్యవసాయ మార్కెట్‌లో రైతుల తో కలిసి ప్రచారం నిర్వహించి గోడపత్రికను ఆవిష్కరించారు. మాటూరి బాలరాజు మాట్లాడు తూ.. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు,వ్యవసాయ రంగం లో నెలకొన్న సంక్షోభం ,రైతుల హక్కుల సాధన కోసం జరిగే పో రాటాలకు జాతీయ మహా సభలు వేదికగా నిలుస్తాయని అన్నారు. దేశవ్యాప్తంగా రైతాంగ సమస్యల పై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించను న్నట్లు తెలిపారు.నవంబర్ 15న నల్లగొండలో జరిగే బహిరంగ సభకు గ్రామీణ ప్రాంతాల నుంచి రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివ చ్చి సభను విజయవంతంచేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మచ్చ భాస్కర్,మా కొలు సత్తయ్య,తుమ్మెటి మల్ల య్య,గుండెగాళ్ల శ్రీశైలం,భద్రమ్మ, ఉడుత కరుణాకర్,దండెబోయి న సత్తమ్మ,జిట్ట మహిపాల్ రెడ్డి, లక్ష్మమ్మ, సునీత, రైతులు తదిత రులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో ఘనంగా శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం-2026

-పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్



హైదరాబాద్:తెహెల్కా న్యూస్

నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నేడు ఘనంగా నిర్వహించిన శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం-2026 వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి యాదవ సోదర సోదరీమణులకు సదర్ ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యాదవుల సంస్కృతి, సంప్రదా యాలు, వీరత్వం, ఐక్యతను చాటిచెప్పే సదర్ ఉత్సవాలు ఎంతో విశిష్టమైనవని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్, బీహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, మల్లు రవి, యూపీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, సదర్ సమ్మేళన్ ఉత్సవ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, వివిధ రాష్ట్రాల యాదవ ప్రతినిధులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సంతోష్ మెడికల్ హాల్ నీ సంద ర్శించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

తెహెల్కా న్యూస్ భువనగిరి 4-11-2026



భువనగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఉప్పల్‌లోని సంతో ష్ మెడికల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి స్వా గతం పలికి ఆత్మీయంగా ఆహ్వా నించడం జరిగింది .ఎమ్మెల్యే తో కొద్దిసేపు ఆప్యాయంగా ముచ్చ టించడం ఎంతో ఆనందంగా అనిపించింది. మా సంతోష్ మెడికల్స్‌ను సందర్శించి మాకు సంతోషకరమైన క్షణాలను అం దించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఎల్బీ స్టేడియంలో ఆధునీకరించిన టెన్నిస్ కాంప్లెక్స్ ప్రారంభం

-ప్రారంభించిన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ తెహెల్కా న్యూస్

ఎల్బీ స్టేడియంలో ఆధునీకరించిన టెన్నిస్ కాంప్లెక్స్‌ను క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణి ప్రసాద్, SATS ఎండీ సోనీ బాలాదేవి, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి, శంకర్ గీతా కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ: తెలంగాణలో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తోందని అన్నారు. ఖేలో ఇండియా బాధ్యతలు తెలంగాణకు రావడం గర్వకారణమని, విజయవంతానికి అన్ని శాఖల సమన్వయం అవసరమని తెలిపారు. నిరుపయోగ స్టేడియాలను వినియోగంలోకి తెచ్చి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ స్కూల్స్ ద్వారా తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. క్రీడల్లో ప్రతిభ చూపితే ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్యలో సీట్లు లభిస్తాయని పేర్కొన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ: ఖేలో ఇండియా సులభంగా రాలేదని, ప్రభుత్వ కృషితో సాధించామని అన్నారు. క్రీడల కోసం రూ.800 కోట్లు కేటాయించామని, నైపుణ్యం ఉన్నవారికి ఆర్థిక సహాయం, ఉద్యోగాలు అందిస్తున్నామని తెలిపారు. ఏషియన్ గేమ్స్‌లో రెండు గోల్డ్ మెడల్స్ సాధించిన చికితకు అన్ని సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

ఎల్ఐసి కొత్త ఏజెంట్ల నియామ కంలో నూతన వ్యాపారంలో డివి జన్ స్థాయిలో నెంబర్ వన్‌గా కరకాల సుదర్శన్

తెహెల్కా న్యూస్ భువనగిరి 4-11-2026



భారతీయ జీవిత బీమా సంస్థ (LIC) సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో భువనగిరి బ్రాంచ్‌కు చెందిన చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కరకాల సుదర్శన్ ఏజెంట్ల నియామకంలో డివిజన్ స్థాయిలోప్రథమ స్థానాన్ని సాధిం చడంతో పాటు,సన్మాన యాత్ర పోటీలో కూడాఅత్యధిక నూతన వ్యాపారం చేసి నెంబర్ వన్ స్థానంలో నిలిచారు. ఈసందర్భంగా సికింద్రాబాద్ డివి జన్ సీనియర్ డివిజనల్ మేనేజ ర్ ప్రభాత్ కుమార్ సాహు, CLIA మేనేజర్ స్వర్ణలత, భువన గిరి బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఆర్. బలరాం, AO కేశవ్,ABM సుధాకర్ రావు తదితరులు భువనగి రిలోని స్థానిక సర్దార్ కా లనీలో ఉన్న కరకాల సుదర్శన్ స్వగృహానికి విచ్చేసి ఎల్ఐసి పాలసీదారుల సేవా కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. ఈసంద ర్భంగా కరకాల సుదర్శన్ ను కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సత్కరించడంతోపాటు ఆయన నాయకత్వంలోని అచీ వర్స్ ఫ్యామిలీ టీమ్‌కు చెందిన ఏజెంట్లు పొట్ట హేమలత జగన్, మీసాల లక్ష్మీరా జయ్య, పులిఅని త సాయికుమార్‌లతోపాటు ఇత ర ఏజెంట్ మిత్రులను అధికారు లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ డివి జనల్ మేనేజర్ ప్రభాత్ కుమార్ సాహు మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు ఎల్ఐసీ లో మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ,వారిని జీవిత బీమా రంగంలోకి తీసుకువచ్చి డివిజన్ స్థాయిలో అత్యధిక నియామకా లుచేపట్టిన ఘనత కరకాల సుద ర్శన్‌కు దక్కుతుందని ప్రశంసిం చారు.కొత్తగా చేరిన ఏజెంట్ల ఆర్థి క అభివృద్ధి కోసం ఆయన నిరం తరం కృషి చేస్తున్నారని,వారిని ప్రోత్సహిస్తూ విజయపథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తి తో మరిన్నివిజయాలు సాధించా లని సుద ర్శన్‌తో పాటు ఆయన టీమ్ సభ్యులను అభినందిం చారు.

దసర పండుగ కు పస్తులున్న స్వీపర్స్ 18 నెలల వేతనం వెంటనే చెల్లించాలి

-సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం.

తెహెల్కా న్యూస్ భువనగిరి 4-11-2026



జిల్లాలోని ఎమ్మార్వో,ఆర్డీవో కా ర్యాలయాలలో పనిచేస్తున్న కాం ట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికుల స్వీపర్ల కు పెండింగ్ లో ఉన్న 18 నెలల వేతనాలు లేక దసర పండుగకుపస్తులున్న పరి స్థితి ఉన్నదని వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని సి ఐ టి యు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం MRO, RDO కార్యా లయాలలో పనిచేస్తున్న స్వీపర్స్ యొక్క 18 నెలల పెండింగ్ వేత నాలుఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు నిరసన కార్య క్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా జాయింట్ కలె క్టర్ వెంకారెడ్డికి వినతిపత్రంఇవ్వ డం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మా ట్లాడుతూ..గత 30 సంవత్సరా లుగా పనిచేస్తున్న పరిశుద్య సి బ్బంది నేటికి ఔట్ సోర్సింగ్ పరి ధిలోనే వెయ్యి నుండి రెండు వేల లోపు చాలీచాలని వేతనంతో కా నసాగుతున్నారని గత18నెలలు గా జీతాలు చెల్లించకపోవడంతో కార్మికులు దసర పండుగ రోజున పస్తులుండాల్సిన పరిస్థితి నెల కొన్నది ఆవేదన వ్యక్తం చేశారు. నేటికి తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని,తక్షణమే పెం డింగ్ వేతనాలను విడుదల చే యాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా తక్కువ వేతనం తో పని చేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి, ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ నంబర్ 06 ద్వారా కనీస వేతనం అమలు చేయాలని చే యాలని స్పష్టం చేశారు. దీర్ఘకాలంగా సేవలు అందిస్తున్న కార్మికులకు కనీస గుర్తింపు ఐడీ కార్డులు ఇవ్వడంతో పాటు ఈ పీఎఫ్,ఈఎస్ఐ మరియు ప్రమా ద బీమా సౌకర్యాలు కల్పించా ల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉం దన్నారు.కాంట్రాక్ట్,అవుట్ సో ర్సింగ్ విధానాన్ని పూర్తిగా తొల గించి,అర్హత ఉన్న పారిశుద్ధ్య కా ర్మికులనునేరుగా ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన కోరారు. పారిశు ద్ధ్య కార్మికుల న్యాయమై న సమస్యలను త్వరితగతిన పరిష్కరించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లావ్యా ప్తంగా పోరాటాలను మరింత ఉధృతం చేస్తా మని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూ నియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కౌసల్య, శంకరమ్మ ,నాయకులు తేజ, లక్ష్మీ, మాధవి, రేణుక,మల్లే ష్,బాలమణి తదితరులు పాల్గొ న్నారు.

తూకంలో మోసం జనగామలో రైస్ డిపోలు, సూపర్ మార్కెట్లు పై కేసుల నమోదు!

(జనగామ నవంబర్ 4 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు బియ్యం విక్రయాల్లో తూనికలు, ధరల విషయంలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా చర్యలు తీసుకునేందుకు , జిల్లాలోని రైస్ డిపోలు, సూపర్ మార్కెట్లలో తూనికలు, కొలతల శాఖ అధికారి ఝాన్సీ, డీసీఎస్ఓ సురేష్ రెడ్డి తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల సందర్భంగా రైస్ డిపోలు, సూపర్ మార్కెట్లలో విక్రయిస్తున్న బియ్యం బ్యాగులను పరిశీలించగా, కొన్ని బియ్యం బ్యాగుల్లో నిర్ణీత ప్రమాణాల కంటే తక్కువ తూకం ఉన్నట్లు గుర్తించారు. దీంతో వినియోగదారులను మోసం చేస్తూ తక్కువ తూకంతో బియ్యం విక్రయిస్తున్న సంబంధిత వ్యాపారులపై కేసులు నమోదు చేశారు.ఎఅలాగే బియ్యం విక్రయించే సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరల పట్టిక ప్రకారం మాత్రమే వినియోగదారులకు బియ్యం విక్రయించాలని సూచించారు. బియ్యం రకాలను బట్టి నిర్ణయించిన ధరల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. BPT / KNM -66 -- కిలోకు రూ.66- RNR / తెలంగాణ సోనా -- కిలోకు రూ.74- HMT / JSR-- కిలోకు రూ.79 వ్యాపారులు నిర్దేశించిన ధరల పట్టికను తప్పనిసరిగా పాటించాలని, ధరల వివరాలను వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శిం చాలని సూచించారు. బియ్యం బ్యాగుల తూకంలో ఎలాంటి తేడాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వినియోగదారులకు సరైన తూకంతో పాటు నిర్ణీత ధరలకే బియ్యం విక్రయించాలని స్పష్టం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ తక్కువ తూకంతో బియ్యం విక్రయించడం (లేదా) నిర్ణీత ధరల కంటే అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే సంబంధిత వ్యాపారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీలో ఏసీఎస్ఓ ఇర్ఫాన్ ఖాన్, డీటీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


బంగారం ధరలు


manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,42,800	10gms
22 kt	₹	1,30,900	10gms
SILVER	₹	1,90,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

స్వయంభు ఓలేశ్వర శ్రీ లక్ష్మీ నర సింహ స్వామి వారి ఆలయంలో సిరికొండ వెంకటేష్ సంతోష ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్రమం



తెహెల్కా న్యూస్ భువనగిరి 4-11-2026

భువనగిరి మండలఅనాజిపురం గ్రామంలో కొండపై గుహలో వెలి సిన స్వయంభు ఓలేశ్వర శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయం లో బుధవారం సిరికొండ వెంకటే ష్ సంతోష ఆధ్వర్యంలో అన్నదా న కార్యక్రమంజరిగింది. ఉదయం స్వామివారికి పంచా మృత అభిషేకాలు నిర్వహించి, స్వామివారి సన్నిధిలో అన్న ప్రసాద వితరణ గావించారు. బ్రహ్మ స్వరూపమైన ఈ అన్నదా న కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. సిరికొండ వెంక టేష్ ధర్మపత్ని సంతోష,వారి కు మారులు భార్గవ్,వరుణ్,లలిత పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని భక్తిశ్రద్ధలతో పూజించి, ఆస్వామి వారి అనుగ్రహాన్ని పొందారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ఎన్ ఆర్ ఎస్ విద్యార్థి ప్రతిభ



కోదాడ: నవంబర్ 4(తెహెల్కా న్యూస్)

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరిలో నిర్వహిం చిన రాష్ట్రస్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీల్లో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థి తేజశ్రీ ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టుకు ఎంపికైంది. అంతేకాక ఆ పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చి బెస్ట్ ప్లేయర్ అవార్డు పొందింది. ఈ సందర్భంగా బుధవారం కాలేజీలో జరిగిన కార్యక్రమంలో తేజశ్రీని కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ జీ వీ, వైస్ ప్రిన్సిపల్ పీ ఎన్ ఆర్ తో పాటు పలువురు లెక్చరర్లు అభినందించారు. తేజశ్రీ భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని వారు కోరారు.

మృతురాలు తల్లికి ప్రభుత్వం న్యాయం చేయడం హర్షనీయం

తెహెల్కా న్యూస్ అశ్వాపురం నవంబర్ 4 :

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ మణుగూరు డిపోలో మహిళా కండక్టర్ విధులు నిర్వహిస్తూ మహిళా ప్రయాణికురాలతో జరిగిన సంఘటనలో బస్సులోంచి కిందపడి గాయాల పాలై హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుండ్ల ప్రవళిక మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కో ఆప్షన్ల సంఘం మాజీ అధ్యక్షుడు ఎస్కే ఖదీర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆమె మృతి కుటుంబానికి తీరనిలోటని ఆయన అన్నారు. ప్రవళిక కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమె కుటుంబానికి అండగా ఉంటుందని, అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించడం మృతురాలి తల్లి, కుటుంబానికి కొండంత భరోసాను ఇచ్చిందని పేర్కొన్నారు. ఆ దేవుడు ప్రవళిక తల్లికి మనోధైర్యాన్ని కల్పించాలని భగవంతుని కోరుకున్నాడు.

అమీర్‌పేట్‌లో ఖడ్గికార్ విజయలక్ష్మి దశదిన కర్మకు హాజరైన దేప భాస్కర్ రెడ్డి



తెహెల్కా న్యూస్ రంగారెడ్డి జిల్లా నవంబర్ 4ప్రతినిధిఈ.పద్మారావు కావు:

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్‌పేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖడ్గికార్ ప్రసాద్ సతీమణి ఖడ్గికార్ విజయలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బుధవారం అమీర్‌పేట్ గ్రామంలో నిర్వహించిన ఆమె దశదిన కర్మ కార్యక్రమానికి టీపీసీసీ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. విజయలక్ష్మి మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ,కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సీహెచ్ యాదయ్య, మహేశ్వరం మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకి ఈశ్వర్ ముదిరాజ్,గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,సోషల్ మీడియా అధ్యక్షులు చంద్రమౌళి,గల్ల శ్రీకాంత్,కేజే శివరాజ్,సీహెచ్ శ్రీనివాస్,సీహెచ్ రాజు,వినయ్,శంకరయ్య,లోకేష్ రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి: ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



తెహెల్కా న్యూస్ నవంబర్ 4, కామారెడ్డి ప్రతినిధి:

విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సూచించారు. బుధవారం బిచ్కుంద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహి ంచిన నూతన విద్యార్థుల స్వాగత వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల సంచులను పంపిణీ చేశారు. ఉత్తమ మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ప్రస్తుతం మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు నూతన విషయాలను నేర్చుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యాభివృద్ధికి ఉపయోగి ంచుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమీక్ష సమావేశంలో అధికారులకు ఎంపీ ఈటల రాజేందర్ వార్నింగ్

-సమస్యలపై స్పందించకపోవడంపై ఆగ్రహం - గ్రౌండ్ రియాలిటీతో పని చేయకపోతే ఇబ్బందులు తప్పవని హెచ్చరిక



హైదరాబాద్ తెహెల్కా న్యూస్ :

మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల రెవెన్యూ సమీక్ష సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలతో కలిసి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ అధికారులు ప్రజా సమస్యలపై స్పందిం చడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు ఫోన్ చేస్తే స్పందించేవారని, ఇప్పుడు స్పందించడం లేదని, ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, పరస్పర గౌరవంతో ముందుకెళ్లాలని అన్నారు. అధికారులు గ్రౌండ్ రియాలిటీతో పని చేయాలని, మెకానికల్‌గా వద్దని హెచ్చరించారు.

ప్రధాన డిమాండ్లు:

రెవెన్యూ చాలా కాంప్లికేటెడ్ సబ్జెక్టు అయ్యిందని, ప్రభుత్వ భూములు, ఇనాం, భూదాన్ భూముల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల అన్ని అనుమతులతో 40 ఏళ్ల క్రితం ఇల్లు కట్టుకున్న వారికి తాజాగా పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలని, ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కరిం చాలని మంత్రులను కోరారు. 60-70 గజాల్లో నివసించే పేదల కోసం అవసరమైతే చట్ట సవరణ చేయాలని అన్నారు. జీవో 59 సమస్యలు తీర్చాలని అన్నారు. ఎల్లమ్మబండలో 176 ఎకరాలు పేదలకు, జర్నలిస్టులకు ఇస్తే, అదే సర్వేలో 92 ఎకరాలు కబ్జాదారులు సుప్రీంకోర్టులో గెలిచి స్మశాన వాటికలు కూడా కూల్చేశారని, హైడ్రా కాపాడాల్సిన భూములు వదిలి పేదలను ఇబ్బంది పెడుతోందని అన్నారు. జవహర్‌నగర్ బాలాజీనగర్‌లో పేదల ఇళ్లు కూల్చి వేత, లంచాల వేధింపులు ఆపాలని, దేవరయా ంజాల్, బొమ్మరాసిపేట 1059 ఎకరాల సమస్యలు, ధరణి వల్ల నష్టపోయిన రైతుల సమస్యలు భూభారతి ద్వారా తీర్చాలని కోరారు. జవహర్‌నగర్‌లో శ్మశాన వాటిక భూమిని రాంకీ ఆక్రమించిందని, అల్వాల్ కూరగాయల మార్కెట్ తొలగిస్తే పేదలకు ప్రత్యామ్నాయం చూపాలని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు స్థానికులకు కాకుండా యాకుత్‌పురా, దబీర్‌పురా వారికి ఇవ్వడంతో ఖాళీగా ఉన్నాయని, స్థానికులకే కేటాయించాలని, మెట్లు, నీరు, రోడ్లు, లైట్లు వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఆదిలాబాద్ జిల్లా, బజార్‌హత్నూర్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఏసీబీకి చిక్కారు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్‌తెహెల్కా న్యూస్

ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ (SI) జి. రమేష్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఒక అవివాహిత మహిళ ఆత్మహత్యకు సంబంధించిన కేసులో (BNSS సెక్షన్ 194 కింద నమోదైన కేసు), ఫిర్యాదుదారుడిని నిందితుడిగా చేర్చకుండా ఉండేందుకు మరియు తన వద్ద ఉంచుకున్న ఫిర్యాదుదారుడి మొబైల్ ఫోన్‌ను తిరిగి ఇచ్చేందుకు, సదరు ఎస్ఐ రూ. 40,000 లంచం డిమాండ్ చేశారు. మరణించిన మహిళ తన మర ణానికి ముందు ఫిర్యాదుదారుడికి చివరి ఫోన్ కాల్ చేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని ఆసరాగా చేసుకున్న ఎస్ఐ, ఫిర్యాదుదారుడిని కేసులో ఇరికిసా ్తనని బెదిరించి, లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొదట రూ. 50,000 అడగగా, ఫిర్యాదుదారుడు కోరడంతో ఆ మొత్తాన్ని రూ. 40,000కు తగ్గించారు. ఏసీబీ ట్రాప్ సమయంలో, ఎస్ఐ గ్రామం శివార్లలో నిర్మాణంలో ఉన్న ఒక పెట్రోల్ బంక్ వద్ద ఫిర్యాదుదారుడిని కలిశారు. అక్కడ ఉన్న 'సెంటరింగ్ బాక్సుల' (నిర్మాణ పనుల్లో వాడేవి) కింద రూ. 40,000 లంచం మొత్తాన్ని ఉంచాలని ఆదేశించారు. ఫిర్యాదుదారుడు అలాగే చేయగా, ఎస్ఐ తన అధికారిక హోదాను దుర్వినియోగం చేస్తూ, అక్రమ లబ్ధి పొందేందుకు తన విధులను అక్రమంగా, నిజా యితీ లేకుండా నిర్వహిం చారు. ప్రస్తుతం సదరు ఎస్ఐని అరెస్టు చేసి, కరీంన గర్‌లోని SPE & ACB కేసుల ప్రత్యేక న్యాయమూర్తి' (Special Judge for SPE & ACB Cases) ముందు హాజరుపరిచి, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తు న్నారు. ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచారు.



సెల్ ఫోన్ నంబర్ - 1064 (టోల్ ఫ్రీ నంబర్):

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే, ప్రజలు ఏసీబీకి చెందిన 1064 అనే టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చు. దీని ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తెలంగాణ ఏసీబీ ని సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB) మరియు ఎక్స్/ట్విట్టర్ (@Telangana ACB) ద్వారా సంప్రదించవచ్చు. తెలంగాణ ఏసీబీని సంప్రదించడానికి వీలుగా, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాల్లో ఏసీబీకి సంబంధించిన క్యూఆర్ కోడ్ (QR Code) ప్రదర్శించబడింది. ఫిర్యాదుదారుని పేరు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి

MEPMA అదనపు డైరెక్టర్‌పై అక్రమాస్తుల కేసు నమోదు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్‌తెహెల్కా న్యూస్

(మున్సిపల్ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన మిషన్ - MEPMA) MEPMA (మున్సిపల్ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన మిషన్) అదనపు డైరెక్టర్ శ్రీ యాదగిరి రావు నల్లగుంట్ల, తన ఉద్యోగ కాలంలో అవినీతి పద్ధతులు మరియు అక్రమ మార్గాల ద్వారా ఆస్తులను కూడబెట్టినట్లు ఆరోపణలు రావడంతో, రంగారెడ్డి రేంజ్ అధికారులు ఆయనపై అక్రమాస్తుల కేసు నమోదు చేశారు. ఇది 'ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్, 1988' (2018 సవరణ చట్టం)లోని సెక్షన్ 13(1)(ఎ) మరియు 13(2) ప్రకారం శిక్షార్హమైన నేరం కావడంతో, 03.11.2026న ఆయన నివాసం, కార్యాలయం, బ్యాంకు లాకర్లు మరియు ఆయన బంధువులు, సన్నిహితులు, బినామీలకు చెందిన మొత్తం 10 ప్రాంతాల్లో ప్రాథమిక సోదాలు నిర్వహి ంచారు. ఈ సోదాల్లో స్థిరాస్తులకు సంబంధించిన పలు పత్రాలు లభ్యమయ్యాయి. వీటిలో: (1) హైదరాబాద్ నగరం మరియు సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో ఉన్న 12 ఖాళీ స్థలాలు (విలువ రూ. 58,63,000/-); (2) హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో ఉన్న రెండు నివాస ఫ్లాట్లు (విలువ రూ. 31,36,000/-); (3) ఉప్పల్‌లో ఉన్న ఒక నివాస భవనం (+o3 అంతస్తులు మరియు పెంట్‌హౌస్‌తో కూడినది, సుమారు విలువ రూ. 2,00,00,000/-); (4) సూర్యాపేట జిల్లాలో ఉన్న ఒక =జజ రూఫ్ కలిగిన ఇల్లు (విలువ రూ. 4,75,000/-); మరియు (5) ఉప్పల్‌లో ఉన్న ఒక వాణిజ్య దుకాణం (విలువ రూ. 1,06,000/-) ఉన్నాయి. పైన పేర్కొన్న ఆస్తుల మార్కెట్ విలువ, అధికారికంగా నమోదు చేసిన విలువ కంటే చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది అంతేకాకుండా, (6) సుమారు 1,792.2 గ్రాముల బరువున్న బంగారు ఆభరణాలు కూడా లభ్యమ య్యాయి. రూ. 33,82,000/- నగదు మరియు సుమారు 3 కిలోల బరువున్న వెండి ఆభరణాలు (వీటి విలువ సుమారు రూ. 1,80,000/-); (7) వాహనాలు - అంటే, రెండు నాలుగు చక్రాల వాహ నాలు (టోయోటా ఫార్చ్యూనర్ మరియు మరొక కారు, వీటి విలువ రూ. 73,00,000/-) మరియు మూడు ద్విచక్ర వాహనాలు (వీటి విలువ రూ. 2,80,000/-); (8) గృహోపకరణాలు (వీటి విలువ రూ. 29,08,000/-); మరియు (9) ఎలక్ట్రానిక్ పరికరాలు (వీటి విలువ రూ. 7,01,171/-). (10) వివిధ బ్యాంకు ఖాతా లలో ఉన్న నిల్వలు రూ. 32,30,000/-. అదనపు ఆస్తుల గురించి మరిన్ని వివరాలను ధృవీకరించే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ కేసు దర్యాప్తులో ఉంది. సంబంధిత వ్యక్తి (AQ) కలిగి ఉన్న మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ. 4,75,61,171/- (అక్షరాలా నాలుగు కోట్ల డెబ్భై ఐదు లక్షల అరవై ఒక్క వేల నూట డెబ్భై ఒక్క రూపాయలు మాత్రమే)గా అంచనా వేయబడింది. కావున, సదరు వ్యక్తిని (AO) హైదరాబాద్‌లోని ఎస్‌పిఇ & ఏసిబి కేసుల ప్రత్యేక న్యాయస్థానం (Prl. Special Judge) ముందు హాజరు పరిచి, జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపను న్నారు. ఈ కేసు దర్యాప్తులో ఉంది. టోల్ ఫ్రీ నంబర్ - 1064: ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే,



చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజలు ఏసిబి టోల్ ఫ్రీ నంబర్ '1064'ను సంప్రదించవచ్చు. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB), మరియు ఎక్స్/ట్విట్టర్ (@Telangana ACB) వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా తెలంగాణ ఏసిబిని సంప్రదించవచ్చు. తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రధాన ప్రదేశాలలో ఏసిబికి సంబంధించిన క్యూఆర్ కోడ్ (QR Code) ప్రదర్శించబడింది. ఫిర్యాదు చేసే బాధితుల పేర్లు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

ఉల్లాసం -- తెలంగాణ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ మానసిక ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్‌తెహెల్కా న్యూస్

ఖైదీల మానసిక ఆరోగ్యాన్ని వినోద కార్యక్రమాలు, ఆటలు, క్రీడల ద్వారా ప్రోత్సహించేందుకు, తెల ంగాణ జైళ్ల శాఖ, జైళ్లు & దిద్దుబాటు సేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా (ఐపీఎస్) ఆలోచనతో "ఉల్లాసం" కార్యక్రమాన్ని చంచల్‌గూడలోని కేంద్ర జైలులో, హైదరాబాద్‌లోని మహిళా ప్రత్యేక జైలులో ప్రారంభించింది. హైదరాబాద్‌లోని ట్రెస్టిల్ స్కూల్ ఆఫ్ మ్యూజిక్ సహకారంతో, ఐజీ (సంక్షేమం) వై. రాజేష్, ఐజీ (పరిపాలన) ఎన్. మురళీ బాబుల సమక్షంలో డాక్టర్ సౌమ్య మిశ్రా (ఐపీఎస్) ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒత్తిడిని తగ్గించడం, సానుకూలతను పెంపొందించడం, జట్టు స్ఫూర్తిని ప్రోత్సహించడం,



ఆరోగ్యకరమైన, సహాయక జైలు వాతావరణాన్ని సృష్టించడం



ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.#ఉల్లాసం #తెలం గాణ జైళ్ల విభాగం #శ్రేయస్సు కోసం క్రీడలు సానుకూ



లజైలు వాతావరణం #ట్రెస్టల్స్కూల్ఆఫ్మ్యూజిక్

బిజినెస్

నెఫ్రోప్లస్ ఆదాయం రూ.303 కోట్లు



హైదరాబాద్ నెఫ్రోప్లస్ బ్రాండ్‌తో డయాలసిస్ సేవలందిస్తున్న నెఫ్రోకేర్ హెల్త్ సర్వీసెస్ లిమిటెడ్.. సెప్టెంబరుతో ముగిసిన తైమాసికంలో రూ.303.40 కోట్ల రెవెన్యూపై రూ.39.3 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే లాభం 28.7శాతం పెరగగా ఆదాయం 23.5న్ వృద్ధి చెందింది. మధుమేహం, అధిక రక్తపోటు కారణంగా ప్రపంచవ్యాప్తంగా డయాలసిస్ మార్కెట్ పెరుగు తోందని, ఇదే సమయంలో కంపెనీ కూడా నిలకడైన వృద్ధిని నమోదు చేస్తూ వస్తోందని నెఫ్రోకేర్ తెలిపింది. సెప్టెంబరు త్రైమాసికంలో కంపెనీ రెండు క్లినిక్స్‌ను కొనుగోలు చేయ టం ద్వారా కజకిస్థాన్ మార్కెట్లోకి అడుగుపెట్టింది. ప్రస్తుతం కంపెనీ ఆరు దేశాల్లో 570కి పైగా క్లినిక్స్‌ను నిర్వహిస్తోంది.

హెచ్ఆర్‌వీ ఫార్మా చేతికి జర్మనీ సంస్థ



హైదరాబాద్ కేంద్రంగా ఉన్న హెచ్ఆర్‌వీ ఫార్మా.. జర్మనీకి చెందిన ఫాటెబో జీఎంబీహెచ్‌ను కొనుగోలు చేసింది. జీరోస్టాక్ కార్ప్ నుంచి ఫాటెబోలో 100 శాతం వాటాలను కొనుగోలు చేసినట్లు హెచ్ఆర్‌వీ ఫార్మా తెలిపింది. అయితే ఈ కొనుగోలుకు ఎంత మొత్తం వెచ్చించిదనే వివరాలను మాత్రం కంపెనీ వెల్లడించలేదు. 2025లో ఫాటెబో ఆదాయం రూ.350 కోట్లుగా ఉంది. హెచ్ఆర్‌వీ ఫార్మా ఇప్పటికే యాక్టివ్ ఫార్మా ఇన్‌గ్రిడియెంట్స్ (ఏపీఐ)లో ఉండగా ఈ కొనుగోలుతో ఫినిష్డ్ ఫార్ములేషన్స్ వ్యాపారంలోకి అడుగు పెట్టింది.ఈ డీల్‌తో ఫాటెబో.. హెచ్ఆర్‌వీ ఫార్మాకు పూర్తి అనుబంధ సంస్థగా మారినప్పటికీ జర్మనీలోని హిల్‌జిన్‌జెన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించనుంది. 2015లో ఏర్పాటైన ఫాటెబో.. క్లినికల్ ట్రయల్ సప్లయ్‌లో హోల్‌సేల్ ఆథరైజేషన్, స్పెషలైజేషన్‌ను కలిగి ఉంది.

ఎన్ఎస్ఈ లాభంలో 23శాతం వృద్ధి



న్యూఢిల్లీ: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ).. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రూ.2,578 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ప్రకటించింది. గరిష్ఠ లావాదేవీల ఆదాయంతో పాటు వ్యయాలు గణనీయంగా తగ్గటం కలిసి వచ్చింది. గత ఏడాది ఇదే కాలంలో రూ.2,098 కోట్ల లాభంతో పోల్చితే 23 శాతం వృద్ధి చెందింది. సమీక్షా త్రైమాసికంలో మొత్తం ఆదాయం కూడా 9 శాతం వృద్ధితో రూ.4,160 కోట్ల నుంచి రూ.4,554 కోట్లకు పెరిగింది. ఈ కాలంలో లావాదేవీల చార్జీలు 9 శాతం పెరిగి రూ.3,035 కోట్లుగా నమోదైనట్లు తెలిపింది. సెప్టెంబరు త్రైమాసికంలో రోజువారీ సగటు ట్రేడెడ్ వాల్యూమ్ (ఏడీటీవీ) 24 శాతం పెరుగుదలతో రూ.1,18,377 కోట్లుగా ఉన్నట్లు ఎన్ఎస్ఈ వెల్లడించింది. స్టాండ్ఎలోన్ ప్రాతిపదికన రూ.3,956 కోట్ల ఆదాయంపై రూ.2,164 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. వండర్‌లా హాలిడేస్ లిమిటెడ్.. సెప్టెంబరుతో ముగిసిన ద్వితీయ త్రైమాసికంలో లాభాల్లోకి అడుగుపెట్టింది. జూలై-సెప్టెంబరు త్రైమాసికంలో రూ.126 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.5.06 లక్షల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో కంపెనీ రూ.1.75 కోట్ల నికర నష్టాన్ని మూటగట్టుకుంది. ట్రాక్టర్ల తయారీ సంస్థ జాన్‌డీర్.. భారత మార్కెట్లో 2025 నవంబరు నుంచి ఈ ఏడాది అక్టోబరు వరకు దేశీయంగా లక్షకు పైగా ట్రాక్టర్లను విక్రయించినట్లు ప్రకటించింది. వ్యవసాయ రంగంలో పెరుగుతున్న యంత్రాల వినియోగంతో ఈ రికార్డు అమ్మకాలను సాధించినట్లు పేర్కొంది.

నా వికెట్ సెలబ్రేషన్ ఆమె కోసమే.. సీక్రెట్ చెప్పిన అర్ష్‌దీప్ సింగ్



టీమిండియా యువ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్, న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో తాను చేసిన వినూత్న వికెట్ సెలబ్రేషన్ వెనుక ఉన్న రహస్యాన్ని వెల్లడించాడు. ఆ డ్యాన్స్ స్టెప్పులను తన గర్ల్‌ఫ్రెండ్‌కు అంకితమిస్తున్నట్లు తెలిపాడు. ఈ సెలబ్రేషన్ సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్‌లో మ్యాచ్ మధ్యలో ఇన్నింగ్స్ బ్రేక్ సమయంలో మాట్లాడిన అర్ష్‌దీప్ ఈ విషయాన్ని పంచుకున్నాడు. "ఆ సెలబ్రేషన్ నా గర్ల్‌ఫ్రెండ్ కోసం. మేమిద్దరం బయట నడిచేటప్పుడు లేదా కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఈ డ్యాన్స్ స్టెప్స్ వేస్తాం. ఎప్పుడైనా మూడ్ బాగోలేనప్పుడు, ఈ సెలబ్రేషన్‌తో ఒకరినొకరు ఉత్సాహపరుచుకుంటాం. అందుకే ఇది ఆమె కోసం చేశాను" అని వివరించాడు. ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ అద్భుతంగా బౌలింగ్ చేసి 4 కీలక వికెట్లు పడగొట్టాడు. విల్ యంగ్, హెన్రీ నికోల్స్, కైల్ జేమీసన్, గ్లెన్ ఫిలిప్స్‌ను పెవిలియన్ చేర్చాడు. వికెట్ తీసిన ప్రతిసారీ అతను చేసిన ప్రత్యేకమైన డ్యాన్స్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది. దీంతో మైదానంలో తన ప్రదర్శనతో పాటు వ్యక్తిగత ప్రేమను చాటుకుని అర్ష్‌దీప్ వార్తల్లో నిలిచాడు.

ఫీల్డింగ్‌లో రో-కో మెరుపులు.. కోహ్లీ కళ్లు చెదిరే క్యాచ్.. రోహిత్ అదిరిపోయే రనౌట్!



న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి వన్డేలో భారత సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఫీల్డింగ్‌లో అద్భుతాలు చేశారు. ఒకరు ఒంటి చేత్తో కళ్లు చెదిరే క్యాచ్ అందుకోగా.. మరొకరు మెరుపు వేగంతో బంతిని అందుకుని రనౌట్‌లో భాగమ య్యారు. ఈ రెండు సూపర్ ఫీల్డింగ్ విన్యాసాలతో 'రో-కో' జోడీ అభిమానులను మరోసారి అలరిం చింది. మ్యాచ్‌లో తొలుత రోహిత్ శర్మ తన ఫీల్డింగ్ విన్యాసంతో ఆకట్టుకున్నాడు. న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ 22వ ఓవర్‌లో అక్షర్ పటేల్ బంతిని లెగ్ సైడ్ ఆడాడు. దీంతో మిడ్ వికెట్ నుంచి వేగంగా ముందుకొచ్చిన రోహిత్ బంతిని అందుకు న్నాడు. క్రీజులో ఉన్న బ్యాటర్లు కాసేపు తడబడటంతో ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. వెంటనే అండర్ ఆర్మ్ త్రో విసిరాడు. వికెట్ల వెనుక ఉన్న కేఎల్ రాహుల్ బంతిని అందుకుని బెయిల్స్ పడగొట్టడంతో మిచెల్ రనౌటయ్యాడు. ఈ వికెట్‌తో న్యూజిలాండ్ ఐదో వికెట్ కోల్పోయింది. ఇక 29వ ఓవర్‌లో విరాట్ కోహ్లీ తన ఫీల్డింగ్ విన్యాసంతో మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచాడు. అన్షుల్ కాంబోజ్ వేసిన బంతిని న్యూజిలాండ్ బ్యాటర్ నాథన్ స్మిత్ గట్టిగా ఆడే ప్రయత్నం చేశాడు. అయితే బ్యాట్ అంచుకు తగిలిన బంతి స్లిప్ వైపు దూసుకొచ్చింది. అక్కడే ఉన్న కోహ్లీ కుడివైపు డైవ్ చేస్తూ నేలకు అతి సమీపంలో ఒంటి చేత్తో బంతిని అందుకున్నాడు. బంతి నేలను తాకిందా? లేదా? అన్న అనుమానంతో అంపైర్లు థర్డ్ అంపైర్ సమీక్ష కోరారు. చివరకు క్యాచ్ క్లీన్‌గా పట్టినట్లు తేలడంతో స్మిత్ పెవిలియన్‌కు చేరాడు. క్యాచ్ అందుకున్న ఆనందంలో కోహ్లీ విల్లు ఎక్కుపెట్టి బాణం వదిలినట్లుగా ప్రత్యేకంగా సంబరాలు చేసుకు న్నాడు. ఆ తర్వాత సహచరుల వైపు చూస్తూ సరదా హావభావాలు ప్రదర్శించాడు. ఈ రెండు ఘటనలకు సంబంధించిన వీడియోలు క్రికెట్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. వయసు పెరుగుతున్నా ఫిట్‌నెస్, చురుకుదనంలో ఏమాత్రం తగ్గేదేలే అన్నట్లు రోహిత్, కోహ్లీ తమ ఆటతో చాటిచెప్పారని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

స్పోర్ట్స్

నా ఫేవరెట్ కెప్టెన్లు ఆ ఇద్దరే.. నా కెప్టెన్సీ మాత్రం కష్టకాలంలో గడిచింది: సచిన్



భారత క్రికెట్ దిగ్గజం, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తన సుదీర్ఘ కెరీర్‌లో అత్యంత ఇష్టమైన కెప్టెన్ల పేర్లను వెల్లడించాడు. ఎందరో సారథుల కింద ఆడినప్పటికీ, సౌరవ్ గంగూలీ, మహేంద్ర సింగ్ ధోనీలే తన దృష్టిలో అత్యుత్తమ కెప్టెన్లని స్పష్టం చేశాడు. ఇటీవల అభిమానులతో జరిగిన ఒక ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో సచిన్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "మీరు ఆడిన వారిలో వ్యక్తిగతంగా మీకు ఇష్టమైన కెప్టెన్ ఎవరు?" అని ఒక అభిమాని అడిగిన ప్రశ్నకు సచిన్ బదులిచ్చాడు. "నాకు ఇష్టమైన కెప్టెన్ల విషయానికొస్తే, సౌరవ్ గంగూలీ, ఎంఎస్ ధోనీ కచ్చితంగా నా జాబితాలో అగ్రస్థానంలో ఉంటారు" అని తెలిపాడు. గంగూలీ కెప్టెన్సీలో సచిన్ 2003 ప్రపంచకప్ ఫైనల్ ఆడగా, ధోనీ సారథ్యంలో 2011లో ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఈ సందర్భంగా తన కెప్టెన్సీ అనుభవాలను కూడా సచిన్ గుర్తుచేసుకున్నాడు. "భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం గొప్ప గౌరవం. అయితే, ఆ సమయంలో నాకు పూర్తి స్వేచ్ఛ ఉండేది కాదు. నాకు నచ్చిన జట్టును పూర్తిగా ఎంచుకునే అవకాశం ఎప్పుడూ లేదు. 1990లలో ఉన్నదానికంటే బీసీసీఐ ఇప్పుడు చాలా ప్రొఫెషనల్‌గా మారింది. ఆ కాలంలో భారత క్రికెట్ చాలా చీకటి దశను చూసింది" అని వివరించాడు.

నాగార్జున సినిమాలో టబు విశ్వరూపం పుట్టినరోజున అదిరిపోయే సర్‌ప్రైజ్

అక్కినేని నాగార్జున హీరోగా నటిస్తున్న 'కింగ్100' చిత్రంపై ఆసక్తి పెరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో టబు పాత్రను పరిచయం చేస్తూ చిత్రబృందం ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. పుట్టినరోజు సందర్భంగా టబుకు శుభాకాంక్షలు తెలుపుతూ.. 'మహంతి ఝాన్సీ రాణి'గా ఆమెను పరిచయం చేసింది. రాజసం, రాజకీయ నేపథ్యం, గంభీరమైన వ్యక్తిత్వంతో ఈ పాత్ర ఉండబోతున్నట్లు గ్లింప్స్ ద్వారా తెలుస్తోంది. ఈ సినిమాలో టబు పాత్రకు సంబంధించిన గ్లింప్స్ ఆసక్తికరంగా ఉంది. ప్రపంచంలో రెండు రకాల మనుషులుంటారని ఆమె పాత్ర నమ్ముతుంది. ఒకరు కష్టాన్ని నమ్మేవారు.. మరొకరు అదృష్టాన్ని నమ్మేవారు. అయితే అదృష్టాన్ని నమ్మే వ్యక్తులంటే మహంతి ఝాన్సీ రాణికి అస్సలు పడదని ఈ వీడియోలో చూపించారు. ఆమె రాజకుటుంబానికి చెందిన వ్యక్తిగా, రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే నాయకురాలిగా కనిపించనుంది. నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఈ ఏడాది ఆగస్టులో 'కింగ్100' టైటిల్‌ను చిత్రబృందం ప్రకటించింది. అప్పుడే సినిమా విడుదల తేదీని కూడా వెల్లడించింది. డిసెంబరు 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఆ సందర్భంగా విడుదల చేసిన తొలి గ్లింప్స్‌లో నాగార్జున స్టైలిష్, హుందా లుక్‌లో కనిపించాడు. డబ్బున్నవారు, డబ్బులేనివారు.. ప్రపంచంలో మనుషులు రెండే రకాలుగా ఉంటారని నాగార్జున తన పాత్ర ద్వారా చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. డబ్బులేనప్పుడు తనను ఓడిపోయిన వ్యక్తిగా చూశారని, డబ్బు వచ్చాక రాజుగా గుర్తించారని ఆయన చెప్పే మాటలు పాత్ర స్వభావాన్ని తెలియజేశాయి. అయితే డబ్బు కంటే తన గుర్తింపే శక్తిమంతమైనదని, దాన్ని నిలబెట్టుకోవడానికి నిరంతరం పరుగెత్తాల్సి ఉంటుందని చెప్పే డైలాగ్ సినిమాపై అంచనాలు పెంచింది. ఆర్.ఏ. కార్తీక్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. రాజా మహదేవన్ ఛాయాగ్రహణం, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వెండితెరపై నాగార్జున, టబు పాత్రలు ఎలా సందడి చేస్తాయో చూడాలంటే డిసెంబరు 24 వరకు వేచి చూడాల్సిందే.



గాయకుడిగా సల్మాన్ 'తేరి సెక్సీ బ్యూటీ' సాంగ్ రిలీజ్

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ మరోసారి గాయకుడిగా అలరించేందుకు సిద్ధమయ్యాడు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'మాతృభూమి' నుంచి "తేరి సెక్సీ బ్యూటీ" అనే పాటను తాజాగా విడుదల చేశారు. విశేషమేమిటంటే, ఈ పాటను సల్మాన్ ఖాన్ స్వయంగా ఆలపించాడు. "యుద్ధం శాంతితో నిద్రపోవుగాక" అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్‌గా ఉంది. ఈ గీతాన్ని సల్మాన్‌తో కలిసి గాయని ముస్కాన్ పాడారు. హిమేష్ రేషమియా స్వరాలు సమకూర్చగా, సాజిద్ ఖాన్ సంగీతం అందించడంతో పాటు సాహిత్యాన్ని అందించారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ సీజర్ గోన్సాల్వెస్ ఈ పాటకు నృత్యరీతులను సమకూర్చారు. ఈ పాట విడుదల విషయాన్ని సల్మాన్ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. రికార్డింగ్ స్టూడియోలో ఉన్న ఒక వీడియో క్లిప్‌ను జత చేస్తూ.. "ఉదయం 5:12 గంటలకు బయలుదేరే సమయం.. ఫ్లైట్ టైమ్‌కే ఉంది. రెండు పెగ్గులు వేశాక నా సెక్సీ బ్యూటీతో టేకాఫ్ అవుతున్నా.. ఎక్కడ ల్యాండ్ అవుతానో తెలియదు" అంటూ ఆసక్తికరమైన క్యాప్షన్ రాశారు. హెడ్‌ఫోన్స్ పెట్టుకుని నవ్వుతున్న సల్మాన్ ప్రమోషనల్ పోస్టర్ సైతం ప్రస్తుతం నెట్టింట ఆకట్టుకుంటోంది. సల్మాన్ ఖాన్ పాటలు పాడటం ఇదే మొదటిసారి కాదు. గతంలో 'వాంటెడ్', 'కిక్', 'సుల్తాన్', 'హీరో' వంటి చిత్రాల్లోని పలు గీతాలకు ఆయన తన గొంతును అందించారు. ఇప్పుడు 'తేరి సెక్సీ బ్యూటీ' పాటతో మరోసారి తనలోని గాయకుడిని ప్రేక్షకులకు పరిచయం చేశారు.



కొత్త 'రామాయణ'పై పాత లక్ష్మణుడి ప్రశంసలు.. కానీ..

బాలీవుడ్‌లో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'రామాయణ' చిత్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా నటిస్తున్న ఈ సినిమాపై పలు విమర్శలు వస్తున్న నేపథ్యంలో, రామానంద్ సాగర్ 'రామాయణ్' సీరియల్‌లో లక్ష్మణుడి పాత్రతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన నటుడు సునీల్ లహ్రీ స్పందించారు. సినిమాపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేసిన ఆయన, సంగీతం విషయంలో మాత్రం కొద్దిగా నిరాశ చెందానని తెలిపారు.ఈ విషయమై మంగళవారం తన ఎక్స్ ఖాతాలో సునీల్ లహ్రీ ఒక వీడియోను పంచుకున్నారు. అందులో ఆయన మాట్లాడుతూ.. "నితేశ్ తివారీ దర్శకత్వంలో వస్తున్న 'రామాయణ' త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా గురించి నా అభిప్రాయం చెప్పాలని చాలామంది అడుగుతున్నారు. ఒకప్పుడు నేను కూడా రామాయణంలో భాగం కావడం వల్లే కావొచ్చు. ఆ కాలం వేరు, ఈ కాలం వేరు. నేను ఈ సినిమాను ఇంకా చూడలేదు. ఈ ఇతిహాసంపై నేను విమర్శకుడిని కాదు. ఇది కేవలం మన భారతీయులకే కాదు, ప్రపంచ మానవాళి మొత్తానికి గొప్ప కావ్యం" అని పేర్కొన్నారు. అయితే, సంగీతం విషయంలో తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. "ఈ చిత్రానికి ఏ.ఆర్.రెహమాన్, హాన్స్ జిమ్మర్ వంటి దిగ్గజాలు సంగీతం అందిస్తున్నా, నేను విన్న కొన్ని పాటలు, ధ్వనులు నన్ను కొద్దిగా నిరాశపరిచాయి. రామాయణ గాథలో సంగీతం వెన్నెముక లాంటిది. మిథిల, అయోధ్యకు సంబంధించిన స్థానికత ఆ సంగీతంలో కనిపించాలని నేను భావిస్తున్నాను. ఒక సాధారణ శ్రోతగా ఇది నా అభిప్రాయం మాత్రమే" అని వివరించారు.సినిమా బృందాన్ని ప్రశంసిస్తూ "దర్శకుడు నితేశ్ జీ ఎన్నో మంచి సినిమాలు తీశారు. ఆయనపై, ఈ చిత్రంలోని నటీనటులపై నాకు పూర్తి నమ్మకం ఉంది. వారంతా కలిసి ఎంతో కష్టపడి ఒక మంచి చిత్రాన్ని అందిస్తారని ఆశిస్తున్నాను. ఇది చాలా పెద్ద బడ్జెట్‌తో తీస్తున్న సినిమా. దీని విజయం చాలా అవసరం.



నా ఆఫర్‌ను నజ్రియా మూడుసార్లు తిరస్కరించింది: సూర్య





నటుడు సూర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'సీన్'. జీతూ మాధవన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో నజ్రియా నజీమ్ కథానాయికగా నటిస్తున్నారు. ఈ సినిమా నవంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న సందర్భంగా చిత్రబృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఈ క్రమంలో జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో సూర్య మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. గతంలో తన మూడు సినిమాల్లో నటించాల్సిందిగా నజ్రియాను సంప్రదించగా, ఆమె తిరస్కరించినట్లు సూర్య వెల్లడించారు. "ఒక మంచి నటితో కలిసి పనిచేయాలని నేను అనుకున్నాను. మేము మూడుసార్లు అడిగాం, కానీ ఆమె తిరస్కరించింది. ఇది నాలుగో ప్రయత్నం, ఇప్పుడు ఓకే చెప్పింది. గత 12 ఏళ్లలో ఎంతోమంది దర్శకులు, నటుల ఆఫర్లను ఆమె వద్దనుకుంది. చివరకు మా సినిమాను అంగీకరించినందుకు ధన్యవాదాలు" అని సూర్య తెలిపారు. ఈ విషయంపై నజ్రియా స్పందిస్తూ... "12 ఏళ్ల తర్వాత నేను తమిళ సినిమాలో నటిస్తున్నాను. దీనికి ప్రధాన కారణం సూర్య సార్. గతంలో వేర్వేరు కారణాలతో ఆయనతో సినిమా అవకాశాలను వదులుకున్నా. ఇప్పుడు ఆయనతో కలిసి నటించడం చాలా సంతోషంగా ఉంది" అని అన్నారు.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com